# రాజకీయాలకతీతంగా అభివృద్ధి

- సీఎం కేసీఆర్ పాలనలో మారిన గ్రామాలు, పట్టణాల రూపురేఖలు
- సమాజ సేవలో యువత భాగస్వామ్యం కావాలి
- పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి


భూదాన్‌పోచంపల్లిలో బైక్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి, అక్టోబర్ 8 : రాజకీయాలకతీతంగా భువనగిరి నియోజకవర్గంలో అభివృద్ధి జరిగిందని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని 13 వార్డుల్లో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, 11వ వార్డులో ప్రగతి యువజన సంఘం భవనం ప్రారంభం, పలు కమ్యూనిటీ భవనాలకు శంకుస్థాపన చేశారు. మండలంలోని జూలూరులో అభివృద్ధి పనులను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే సొంత నిధులతో 500 మందికి ఉచిత డ్రైవింగ్ లైసెన్స్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 లో భువనగిరి నియోజకవర్గంలో మొట్టమొదటిసారిగా ఎమ్మెల్యేగా గెలిపించారని, ఇది ఎన్నో పూర్వజన్మల సుకృతమన్నారు. గ్రామాలు, పట్టణాల సమగ్రాభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఏదులాబాద్ నుంచి భద్రాచలం వరకు హైవే ఔటర్ రింగ్ రోడ్డుతో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని చెప్పారు. డ్రైవింగ్ లైసెన్స్‌లను యువత సద్వినియోగం చేసు కోవాలన్నారు. యువజన సంఘాలు సమాజ సేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రాజకీయాలకతీతంగా అభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిప్రోలు విజయలక్ష్మీశ్రీనివాస్, మున్సిపల్ వైస్‌చైర్మన్ బాతుక లింగస్వామి, బీఆర్ఎస్ మండల, పట్టణాధ్యక్షులు పాటి సుధాకర్‌రెడ్డి, సీత వెంకటేశం, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, రైతు బంధు సమితి మండల కన్వీనర్ రావుల శేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు కోట మల్లారెడ్డి, గోరంటి శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు ముత్యాల మహిపాల్‌రెడ్డి, పగిళ్ల సుధాకర్‌రెడ్డి, జూలూరు సర్పంచ్ యాకరి రేణుకానర్సింగ్‌రావు, కౌన్సిలర్లు గుండు మధు, కుడికాల అఖిలాబలరాం, కర్నాటి రవీందర్, సామల మల్లారెడ్డి, దేవరాయ కుమార్, భోగ భానుమతీవిష్ణు, కొంగరి కృష్ణ, పెద్దల చక్రపాణి, నాయకులు తడక రమేశ్, గునిగంటి మల్లేశ్‌గౌడ్, సీత శ్రవణ్, కొమ్ము శ్యాము, చేరాల నరసింహ, ప్రగతి యువజన సంఘం అధ్యక్షుడు ఎలగందుల నర్సింహ, గౌరవాధ్యక్షుడు సురపల్లి రమేశ్ పాల్గొన్నారు.


డ్రైవింగ్ లైసెన్స్ పత్రాలను అందిస్తున్న ఎంపీపీ నరాల నిర్మలావెంకటస్వామి

## పైళ్ల ఫౌండేషన్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

- ఎంపీపీ నరాల నిర్మల

భువనగిరి కలెక్టరేట్, అక్టోబర్ 8 : పైళ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ నరాల నిర్మలావెంకటస్వామి అన్నారు. మండలంలోని బస్వాపురంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సొంత నిధులతో ఏర్పాటు చేసిన ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం పలువురికి ఆమె లెర్నింగ్ పత్రాలను అందజేసి మాట్లాడారు. ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ తగిన జాగ్రత్తలతో డ్రైవింగ్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ కస్తూరి మంజులాశ్రీశైలం, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఉడుత రామచంద్రయ్య, ఉప సర్పంచ్ మచ్చ కరుణాతిరుపతి, గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి మద్రి వెంకటేశం, మదర్ డెయిరీ డైరెక్టర్ కస్తూరి పాండు, నాయకులు ఎనబోయిన సత్యనారాయణ, రాసాల శ్రీశైలం, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఎనబోయిన విజయ్, మచ్చ వెంకటనర్సు, మచ్చ భిక్షపతి, ఉడుత లక్ష్మీబాబు పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని వెల్వర్తిలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ఆర్థిక సహకారంతో మంజూరైన డ్రైవింగ్ లైసెన్స్‌లను బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కల్కూరి రాములు ఆదివారం యువకులకు అందజేశారు. ఈ సందర్భంగా యువత ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.


వలిగొండ : డ్రైవింగ్ లైసెన్స్ పత్రాలు అందిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## ముగిసిన ఫిజిషియన్ల సమావేశాలు

నందికొండ, అక్టోబర్ 8 : నందికొండ హిల్ కాలనీలోని విజయవిహార్‌లో రెండ్రోజుల పాటు జరిగిన ఫిజీషియన్ డాక్టర్ల రాష్ట్ర స్థాయి 7వ వార్షిక సమావేశాలు ఆదివారం ముగిశాయి. సమావేశంలో సుమారు వెయ్యి మందికి పైగా డాక్టర్లు పాల్గొని ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించే పరిశోధనలు, వాటి సారాంశం, రోగికి ఉపయోగపడే విధానాలపై చర్చించారు. నల్లగొండ డాక్టర్ల ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో డాక్టర్లు రామ్మూర్తి, మాత్యానాయక్, రవీందర్‌రెడ్డి, పాల్వాయి వెంకటరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, అనిల్, విఠల్ పాల్గొన్నారు.

## మండల సమగ్రాభివృద్ధే లక్ష్యం

భువనగిరి ఎంపీపీ నిర్మల


తుక్కాపురంలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ నరాల నిర్మల

భువనగిరి కలెక్టరేట్, అక్టోబర్ 8 : మండల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా ముందుకుసాగుతున్నామని ఎంపీపీ నరాల నిర్మలావెంకటస్వామి, జడ్పీటీసీ సుబ్బూరు బీరుమల్లయ్య అన్నారు. ఆదివారం మండలంలోని తుక్కాపురంలో పాఠశాల అదనపు తరగతి గది, సీసీ రో డ్డు పనులకు వారు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ నోముల పద్మామహేందర్‌రెడ్డి, ఎంపీటీసీ రాసాల మల్లేశం, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జనగాం పాండు, శ్రీకృష్ణ యాదవ సం ఘం జిల్లా అధ్యక్షుడు పుట్ట వీరేశ్, గ్రామశాఖ అధ్యక్షుడు రాసాల శేఖర్, జనగాం మహేశ్, సత్యనారాయణ పాల్గొన్నారు.

## నేత బజార్‌ను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డికి వినతి

భువనగిరి అర్బన్, అక్టోబర్ 8 : భువనగిరిలో నేత బజార్‌ను ఏర్పాటు చేయాలని పట్టణ చేనేత సంఘం నాయకులు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పద్మశాలీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మిర్యాల శ్రీనివాస్, నాయకులు దిడ్డి సత్యం, సిరికొండ శ్రీనివాస్, వంగరి బాలయ్య, ఆడెపు రాజు, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## సూర్యాపేటకు మరిన్ని నిధులు

- మహిళా పాలిటెక్నిక్ కళాశాలకు రూ.25 కోట్లు విడుదల..జీఓ జారీ
- సీఎం కేసీఆర్ మరో హామీ అమలు

సూర్యాపేట, అక్టోబర్ 8 (నమస్తే తెలంగాణ) : నేడు సూర్యాపేట పట్టణంలో ఎటు చూసినా వెలుగు జిలుగులే. కార్పొరేట్‌ను తలదన్నేలా భారీ ప్రభుత్వ భవంతులు, మూసీ మురుగు నీరు మాయమై స్వచ్ఛమైన మిషన్ భగీరథ జలాలు, అహ్లాదాన్ని పంచే పార్కులు, మినీ ట్యాంక్‌బండ్, బోటింగ్‌లతో పాటు అత్యాధునిక సౌకర్యాలతో మహాప్రస్థానం, సకల సదుపాయాలతో వైకుంఠ ధామాలు, విశాలమైన రోడ్లు, సెంట్రల్ లైటింగ్ సిస్టమ్, వాటర్ ఫౌంటైన్లు ఇలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు. ఇక చిన్న వానలకే చెరువులను తలపించిన విద్యానగర్, 60 ఫీట్ల రోడ్డు, చర్చి కాంపౌండ్‌ల ముంపు తిప్పలు నాళా నిర్మాణంతో తొలగిపోయాయి. మొత్తంమీద తొమ్మిదేళ్ల కాలంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి నేతృత్వంలో సూర్యాపేట అభివృద్ధిలో పరుగులు పెడుతున్నది. సూర్యాపేటకు ముఖ్యమంత్రి వచ్చినా ఇతర ఏ శాఖ మంత్రి వచ్చినా జిల్లా కేంద్రానికి కావాల్సిన వాటితో పాటు జిల్లాలో ఇంకా మిగిలి ఉన్న సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరు చేయించుకుంటున్నారు. ఈ క్రమంలో ఇటీవల ముఖ్యమంత్రి కేసీఆర్ సూర్యాపేట పర్యటన సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు తాజాగా రూ. 25 కోట్లు విడుదల చేస్తూ ప్రభుత్వం జీఓ జారీ చేసింది.

### పాలిటెక్నిక్ కళాశాల, హాస్టల్ భవన నిర్మాణానికి రూ.25 కోట్లు..

సీఎం ఇచ్చిన హామీల్లో 475 పంచాయతీలకు రూ.47.50 కోట్లు విడుదల చేస్తూ జీఓ విడుదల కాగా అనంతరం వరుసగా రూ.25 కోట్లతో భానుపురి కళాభారతితో పాటు రూ.50 కోట్లతో స్టేడియం, రూ.25 కోట్లతో స్పోర్ట్స్ స్కూల్ నిర్మాణం, అనంతరం ఆర్అండ్‌బీ గెస్ట్ హౌజ్ నిర్మాణానికి రూ.10 కోట్లు విడుదలయ్యాయి. తాజాగా సీఎం మరో హామీయైన సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మహిళా పాలిటెక్నిక్ కళాశాల, హాస్టల్ భవనాల నిర్మాణాలకు రూ.25 కోట్లు విడుదలయ్యాయి. అడిగిన వెంటనే హామీ ఇవ్వడమే కాకుండా ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుండడం పట్ల ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రజల పక్షాన మంత్రి జగదీశ్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# అభివృద్ధి పథంలో దోతిగూడెం



దోతిగూడెంలోని పల్లె ప్రకృతి వనం

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె ప్రగతితో గ్రామాల రూపురేఖలే మారిపోయాయి. మండలంలోని దోతిగూడెం గ్రామం ఇందుకు నిదర్శనం. గ్రామంలో సీసీ రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, పల్లె ప్రకృతి వనం, వైకుంఠ ధామం, మిషన్ భగీరథ ట్యాంక్, డంపింగ్ యార్డ్ అభివృద్ధి పనులు జరిగాయి. ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయి. భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సహకారంతో గ్రామం అభివృద్ధిలో దూసుకుపోతుంది.

– భూదాన్‌పోచంపల్లి, అక్టోబర్


గ్రామంలో నిర్మించిన వైకుంఠధామం


సీసీ రోడ్డు


దోతిగూడెంలో నిర్మించిన మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్